కౌలు రైతుకు సాగు కష్టాలు..

- రుణాల కోసం ఇక్కట్లు
- ప్రైవేట్ వడ్డీలకు పంట రుణాలు
- సాగు చేయలేమంటున్న పలువురు..



చింతకాని: రైతు దేశానికి వెన్నెముక అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయానికి కౌలురైతు ఆయువుపట్టు. వ్యవసాయంలో ఒడిదుడుకులు ఎదురైన ప్రతిసారి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగంలో అత్యాధికులు కౌలు రైతులే ఉంటున్నారు. కౌలు రైతులకు రుణాలను అందించాలనే ఉద్దేశ్యంతో 2015లో రుణ అర్హత కార్డు (ఎల్ఈసీ)లను జారీ చేసిన గత ప్రభుత్వం తర్వాత కౌలు రైతుల గురించి పట్టించుకోలేదు.

అందరికీ అందని పంట రుణాలు..

మండలంలో కౌలు రైతులకు సంబంధించి అధికారిక లెక్కలు ఏమీ లేవు. ప్రభుత్వం కౌలు రైతులకు రుణఅర్హత కార్డులను జారీ చేసిన 2015లో మండలంలో కౌలు రైతులు సుమారు 2వేల మందికిపైగా ఉండగా వారిలో కేవలం 436 మంది కౌలు రైతులకు మాత్రమే రుణఅర్హత కార్డులను అందించగా.. వారిలో 36 మందికి మాత్రమే ఆనాడు రూ.11.50 లక్షల పంట రుణాలను అందజేశారు. ప్రతి ఏడాది వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని పంటలను సాగుచేసే రైతులు సంఖ్య పెరుగుతూనే ఉన్నప్పటికీ ప్రభుత్వం వారి గురించి ఆలోచన చేయటం లేదు.

ప్రైవేట్ వ్యాపారులే దిక్కు..

ప్రతి సీజన్‌కు పంట రుణాలను ఇవ్వాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవటంతో కౌలు రైతులంతా పంటల సాగుకోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. మరోవైపు వ్యవసాయ పెట్టుబడులు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సాధారణ రైతు ఒక ఎకరంలో పత్తి సాగుచేయాలంటే కనిష్టంగా రూ.55 వేలు ఖర్చు అవుతుంది. కౌలురైతు అయితే అదనంగా రూ.20 నుంచి 30 వేలు కౌలు చెల్లించాలి కనుక.. ఎకరానికి రూ.85 వేలు పెట్టుబడి ఖర్చు వస్తుంది. ఈ పెట్టుబడి ఖర్చులన్నీ వడ్డీకి తెచ్చుకోవాల్సిందేనని కౌలురైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆదుకోని ప్రభుత్వం..

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సాయం ఎకరానికి రూ.15 వేలతో పాటుగా పంటరుణాలు, పంట నష్ట పరిహారాలు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు వంటి ప్రయోజనాలను కూడా తాము పొందలేకపోతున్నామని కౌలు రైతులు వాపోతున్నారు. వడ్డీలకు తెచ్చి పంట సాగుచేయగా.. పంటలు దెబ్బతిని అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని కౌలు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటల సాగుకు రుణాలను ఇప్పించి ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.

రుణాలు అందించాలి..



పెరిగిన పెట్టుబడి ఖర్చులతో పంటలసాగు కష్టతరంగా ఉంది. గతేడాది కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి పంటలను సాగు చేయగా గిట్టుబాటు ధరలు లేక తీవ్రనష్టం వాటిల్లింది. బ్యాంక్‌లు పంట రుణాలు ఇవ్వక బయట అప్పులు తెచ్చి పంటలను సాగు చేస్తే అప్పులే మిగిలాయి. ప్రభుత్వం, బ్యాంక్‌లు పంట రుణాలను అందించి ఆదుకోవాలి.

– పగడాల పుల్లయ్య, కౌలు రైతు, మత్కేపల్లి

ఆచరణలో విఫలం..



కౌలు రైతులకు పంటల సాగుకై వేలాది కోట్లు రుణాలుగా అందిస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఆచరణలో పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం చెప్పేదానికి.. బ్యాంకర్లు చెప్పేదానికి పొంతన లేదు. ప్రభుత్వం జారీ చేసిన రుణ అర్హత కార్డుల వలన ప్రయోజనం శూన్యం. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కౌలు రైతులకు రుణాలను అందించాలి.

– ఎరుకలబోయిన శ్రీను, కౌలు రైతు, మత్కేపల్లి

ఎన్నికల హామీలు అమలు చేయాలి



కల్లూరు డిప్యూటీ తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కొణిజర్ల తహసీల్ ఎదుట..



చింతకాని: ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

చింతకాని/ఏన్కూరు/కొణిజర్ల/కారేపల్లి/సత్తుపల్లి టౌన్/తల్లాడ/కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ.. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు శ్రీనివాస్, మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు సీవై పుల్లయ్య, ఎన్డీ మాస్‌లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, జిల్లా క్యాదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు లాల్‌మియా, పార్టీ కల్లూరు డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో.. ఏన్కూరులోని స్థానిక తహసీల్‌లో సిబ్బందికి, చింతకాని, కొణిజర్ల, కారేపల్లి, సత్తుపల్లి, తల్లాడ, కల్లూరురూరల్‌లోని మండల నాయకులు ధర్నాలు నిర్వహించి తహసీల్దార్లు అనంతరాజు, తఫజల్ హుస్సేన్, సంపత్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్‌లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. రైతులు, కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన 6గ్యారంటీల హామీ నెరవేర్చాలని, ఈ నెల 8న కలెక్టరేట్ ముందు, 21వ తేదీన చలో హైదరాబాద్ కార్యాక్రమాల ద్వారా ఎన్డీ మాస్‌లైన్ ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల ఇన్‌చార్జ్ కోలేటి నాగేశ్వరరావు, నాయకులు మురళి, నాగరాజు, నాగసురేష్, నాగయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, దస్తగిరి, పుల్లారావు, గోవిందు, కృష్ణ, వసంత, లక్ష్మి, ఉష, వెంకట్రావమ్మ, ధనలక్ష్మి, సీహెచ్ లక్ష్మీనారాయణ, వెంకీ, రాములు, సీపీఐ(ఎంఎల్) మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ వైరా డివిజన్ నాయకులు అప్పారావు, మండల కార్యదర్శి సీతారాములు, తేజ్యా నాయక్, సత్తిరెడ్డి, అనసూర్య, ఎర్రన్న, రాము, ఎన్వీ రాకేష్, ప్రసాద్, అశోక్, కృష్ణ, సుబ్బయ్య, రామారావు, కిరణ్, పార్టీ డివిజన్ నాయకులు శరత్, నాగిరెడ్డి, వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి రాజు, రాఘవులు, వెంకటేష్, ప్రసాద్, ఆదాం, మాల్యాద్రి, కె.పుల్లారావు, ఎన్.మంగయ్య, జె.పరిమళ, ఎ.సరోజిని, డి.వెంకటి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

సత్తుపల్లిటౌన్: తప్పిపోయిన నాలుగేళ్ల పాపను పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన సత్తుపల్లి పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. సత్తుపల్లి పట్టణ సీఐ టి.కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. భాద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన కొమరం నరేష్, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె సుష్మను ఆధార్‌కార్డు అప్‌డేట్ నిమిత్తం సత్తుపల్లి పట్టణానికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో పాప అగపడకపోవడంతో డయల్ 100కు కాల్‌చేశారు. పోలీసులు వెతకగా సాయిపూజిత బైక్‌పాయింట్ వద్ద పాపను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులకు సుష్మ తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని తహసీల్‌లో ఈ నెల 5 నుంచి ప్రతీ సోమవారం ఉదయం 10.30 మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే మండలస్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉషాశారద తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, శాఖల వారీగా దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేస్తామన్నారు. మండలస్థాయి ప్రజావాణికి తహసీల్దార్ కన్వీనర్‌గా ఉంటారన్నారు.

'కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు..'

వేంసూరు: అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పనికి ఆహారపథకం, రేగా, ఉపాధిహామీ పథకాలకు నిధులు కేటాయించకుండా కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని చిన్నమల్లేల గ్రామంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాల నాయకులు శ్రీనివాసరావు, భారతి, చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారావు, విఠల్, రాజబాబు, గోపాలరావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కామేపల్లి: ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొట్టిన ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన ఆంగోతు ప్రశాంత్ గురువారం బైక్‌పై కామేపల్లి క్రాస్ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్నాడు. ఈక్రమంలో ఖమ్మం నుంచి ఎదురుగా వచ్చిన ఆటో వేగంగా ఢీకొట్టగా డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. ఈ ఘటనలో ప్రశాంత్ ఒక కాలు మడిమ నుజ్జునుజ్జు కాగా, 108 అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.

నాయబ్ తహసీల్దార్‌గా కిరణ్



కిరణ్

ఏన్కూరు: మండల నాయబ్ తహసీల్దార్‌గా జి.కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక తహసీల్‌లో గురువారం భాద్యతలు స్వీకరించారు. కల్లూరు ఆర్డీఓ కార్యాలయం నుంచి బదిలీపై ఏన్కూరు వచ్చారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బాధ్యతల స్వీకరణ

ఏన్కూరు: మండలంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఏన్కూరు సెక్టర్‌కు కె.భవాని, తిమ్మారావుపేట సెక్టర్‌కు యం.బక్కమ్మ నియమించారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో.. ఏడుగురు సూపర్‌వైజర్లు..

కారేపల్లి: కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కారేపల్లి, కామేపల్లి, ఏన్కూర్ మండలాల్లో 7గురు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు బదిలీపై వచ్చి గురువారం బాధ్యతలు స్వీకరించారని ఐడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ దయామణి ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండలంలో గాంధీనగర్ సెక్టార్‌కు గీతాబాయి, గేట్‌కారేపల్లి సెక్టార్‌కు దేవేంద్రమ్మ, చీమలపాడు సెక్టార్‌కు రమణ, కామేపల్లి మండలంలో ముచ్చర్ల సెక్టార్‌కు కృష్ణకుమారి, కామేపల్లి సెక్టార్‌కు లక్ష్మి, ఏన్కూర్ మండలంలో ఏన్కూర్ సెక్టార్‌కు భవాని, తిమ్మరావుపేట సెక్టార్‌కు బక్కమ్మ లు అంగన్‌వాడీ సూపర్ వైజర్లుగా బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారని ఆమె పేర్కొన్నారు.

సేవలు అభినందనీయం



బదిలీపై వెళ్తున్న సూపర్‌వైజర్ జి.రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌లో పది సంవత్సరాలుగా సూపర్‌వైజర్‌గా పనిచేసిన జి.రాజ్యలక్ష్మి సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. గురువారం సత్తుపల్లి ప్రాజెక్టు నుంచి కల్లూరు ప్రాజెక్టు బదిలీపై వెళ్లిన ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, యశోద, గంగాభవాని, కాంతాదేవి, లలిత, సౌభాగ్య, కృష్ణకుమారి పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సన్మానం

ముదిగొండ: మండలంలోని ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధులుగా పదవి బాధ్యతలు చేపట్టి పూర్తి కావడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పలువురు నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరిప్రసాద్, జెడ్పీటీసీ దుర్గ మాట్లాడుతూ.. ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేయడం ఆనందకరమన్నారు. దీంతో ఎంపీపీ, జెడ్పీటీసీ లను ఎంపీటీసీ సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీటీసీలను సన్మానించారు. ముదిగొండ సొసైటీ చైర్మన్ వైఎస్ఎం పీపీ దామోదర్, తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓలు వాల్మీకి కిషోర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు అమృతం

పెనుబల్లి మండల కేంద్రంలో..



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ మెహరున్నీసా బేగం

పెనుబల్లి: మండల పరిధిలోని బయ్యన్నగూడెం, రామచందర్‌రావుబంజర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ మెహరున్నీసా బేగం మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది జయలక్ష్మి, శ్రావణి, అంజమ్మ, శ్రావణి, కన్యాదనాం, పద్మ పాల్గొన్నారు.

వేంసూరు: మండలంలోని పల్లెవాడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కమల మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు, గర్భిణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రియాంక, డాక్టర్ బాబు, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రుక్మిణి, లక్ష్మి, పార్వతి, రత్నకుమారి, కళావతి పాల్గొన్నారు.

సింగరాయపాలెంలో..

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.అరుణ మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం సింగరాయపాలెం గ్రామ పరిధిలో పనిచేస్తూ 65 ఏళ్లు నిండి రిటైర్ అయిన ఆయాలను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, గ్రామ పెద్దలు కాటేపల్లి సీతారామయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు నరసమ్మ, వెంకటలక్ష్మి, రాంబాయి, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో..



కల్లూరు: శాంతినగర్‌లో..

కల్లూరు: కల్లూరులోని శాంతినగర్ 2,3,4 అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సంధ్య, ఎంపీటీసీ కొండూరు కిరణ్‌కుమార్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్‌కే సాధిక్ అలీ, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, సుజాత, లక్ష్మి, పద్మ, ఏఎన్ఎం రజని, ఆశావర్కర్ సమాధానం, శాంతినగర్ ఎస్‌డీఎస్ సభ్యులు వీరస్వామి, శ్రీను పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

కల్లూరురూరల్: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, టీచర్లు మహిళలకు వివరించారు.

పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోండి

మధిర: పోస్టాఫీస్ పథకాలను ఉపయోగించుకొని ప్రజలు లబ్ధి పొందాలని మధిర సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి ఆర్.కోటేశ్వరరావు తెలిపారు. గురువారం సిరిపురం సబ్ ఆఫీస్ పరిధిలో కలకోట బ్రాంచ్ పోస్టు ఆఫీసులో డీసీడీపీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని వాటిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న ఉదయ నవీన్, కోటేశ్వరరావు, సెక్రటరీ మహేష్, బ్రాంచ్ పోస్టల్ సిబ్బంది మౌలాలి, సాయి, మురళీ, లక్ష్మణ్ పూజితలతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో మల్లు నందిని పర్యటన



మల్లు నందినిని సన్మానిస్తున్న నాయకులు

మధిర: అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని గురువారం మధిరలో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రంగా అప్పారావుని పరామర్శించగా ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగా శ్రీనివాసరావు – రూప దంపతులు నందినిని సన్మానించారు. ఆతర్వాత కౌన్సిలర్ కట్టా గాంధీ, కాంగ్రెస్ నాయకుడు బాహటం రాజును ఆమె పరామర్శించారు. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు సూరంశెట్టి నాగభూషణం, మల్లాది వాసు, రంగా హన్మంతరావు, వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోనా ధనికుమార్, దారా బాలరాజు, పారుపల్లి విజయ్, తూమాటి నవీన్‌రెడ్డి, టీ.వీ.రెడ్డి, తన్నీరు రామకృష్ణ, రంగారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ..

పట్టణం, మండలంలోని పలువురు దివ్యాంగులకు గురువారం మధిర డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో మల్లు నందిని ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతీ దివ్యాంగుడికి ట్రై సైకిళ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మొండెం లలిత, బుల్లెట్ బాబు పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనీల్ కుమార్ నెహ్రూ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గంజాయికి అడ్డుకట్ట వేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ, డీవైఎఫ్ఐ నాయకులు

మధిర: గంజాయి నిర్మూలనకు అందరి సహకారం అవసరమని, దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని మధిర సీఐ మధు పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ మధిర రూరల్, టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాల పోస్టర్లను సీఐ మధు ఆవిష్కరించి మాట్లాడారు. గంజాయి మొక్కలు నాటే వారిపై, డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని, మత్తుకు బానిసలు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు సైదులు, డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ కన్వీనర్ మానస, టౌన్ నాయకులు ఆనంద్, నరేష్, హరి, ఖాదర్, మురళి, మురళి, అంజి, కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబురాలు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో.. మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలు సెంటర్లలో ర్యాలీలు నిర్వహించి బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రధాని మోదీ, మందా కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలించిందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంప్ కార్యాలయంలో..



కారేపల్లిలో సంబరాలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు



ఎర్రుపాలెంలో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



ముదిగొండలో..



ఏన్కూరులో సంబరాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

క్లుప్తంగా

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన



అండర్ బ్రిడ్జి కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్: మండల కేంద్రంలోని 117నం రైల్వే గేట్ పనులు ఫ్లైఓవర్ నిర్మించడంతో స్టేషన్ ఇరువైపుల ఉన్న గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దీంతో రైల్వే డీఆర్ఎమ్‌కు వినతిపత్రం ఇవ్వగా.. స్పందిన ఆయన రైల్వే అధికారులను అండర్ బ్రిడ్జి కొరకు స్థల పరిశీలన చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గురువారం రైల్వే ఐఓడబ్ల్యూ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

కల్లూరు: ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, కల్లూరు ఎస్సై ఎస్‌కే షాకీర్ పేర్కొన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం కల్లూరు బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. ప్రకృతి ప్రకోపానికి గురికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ ఎస్.నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సాహితి, వీబీఓ కిన్నెర ఆనంద్, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కే మునీర్ పాష, సిబ్బంది కంచి సాంసన్, ఫీల్డ్ అసిస్టెంట్ మిద్దె బాబూగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాగమయిని కలిసిన ఏఎంసీ చైర్మన్



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన దోమ ఆనంద్ బాబు గురువారం హైద్రాబాద్‌లో అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని కలిసి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. అనతరం పలువురి మృతులకు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మైసమ్మతల్లికి బోనాలు

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో గురుజు మైసమ్మతల్లికి ఆషాఢమాసంలో మహిళలు గురువారం బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పువాయిద్యాలతో మైసమ్మతల్లి సమర్పించి.. పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపాలరావు పాల్గొన్నారు.

దొరికిన పర్సు అందజేత

కారేపల్లి: కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో బ్లూకోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శంకర్‌కు కారేపల్లి బస్టాండ్‌లో విధుల నిర్వహిస్తుండగా ఓ పర్సు దొరికింది. పర్సులో రూ.4,500లతో పాటు, ఆధార్ కార్డు, ఇతరత్రా కార్డులు ఉండగా.. అది ఇల్లెందులోని కాకతీయన నగర్‌కు చెందిన పూనెం సందీప్‌ది అని గుర్తించారు. అనంతరం సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం సమక్షంలో బాధితుడికి పర్సును, నగదును అందించారు.

ప్రైవేట్ పరం చేయొద్దు..

కల్లూరు: మధ్యాహ్న భోజన పథకం ప్రైవేట్ పరం చేయొద్దని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎండీఎం కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెంట్రలైజ్డ్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేసే ఆలోచనను విరమించుకోవాలని డిమండ్ చేసారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి దయాకర్, ఎండీఎం కార్మికులు సత్యవతి, అలివేలు, మారెమ్మ, మరియమ్మ, చిట్టెమ్మ, నాగమణి, నాగూర్‌బీ పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకే వినియోగించాలి

కారేపల్లి: భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డులో నిధులను కార్మికులకే వినియోగించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కార్యదర్శి శనగ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల అధ్యక్షుడు కేలోత్ రవి అధ్యక్షతన నిర్వహించిన బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ నరేందర్, బిల్డింగ్ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేంసూరు: మండల పరిధిలోని బీరవల్లి సబ్‌స్టేషన్ నుంచి బీరావల్లి, మొద్దులగూడెం మరియు గూడూరు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు 11 కేవీ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏఈ అనీల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642